బీఎస్పీకి ఓటు వేయండి



సమావేశంలో మాట్లాడుతున్న కూకట్‌పల్లి బీఎస్పీ అభ్యర్థి సంజీవరావు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గం బీఎస్పీ అభ్యర్థిగా బందరుగల సంజీవరావు పోటీ చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కూకట్‌పల్లిలో ఒక జనరల్ స్థానంలో ఒక దళితుడుకి బీ–ఫాం ఇచ్చిన ఘనత బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కే దక్కుతుందన్నారు. ఒక్కసారి కూకట్‌పల్లిలో తనకు అవకాశమిస్తే కూకట్‌పల్లి ప్రజల రుణం తీర్చుకుంటానన్నారు. కాంగ్రెస్ పార్టీలో వడ్డేపల్లి నర్సింగరావు, పీజేఆర్ వద్ద పనిచేశానని తెలిపారు. రాబోయే కాలంలో ఒక దళిత బిడ్డ ఎమ్మెల్యే కావడానికి సహకరించి ఓటు వేసి గెలిపిస్తారని విజ్ఞప్తి చేశారు.



ప్రతి ఇంటికి ఆరు పథకాలు అందజేస్తాం

శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్



వివేకానందనగర్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్

కూకట్‌పల్లి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఆరు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ తెలిపారు. వివేకానందనగర్ డివిజన్ రామకృష్ణనగర్, హనుమాన్‌నగర్, ఆర్‌పి కాలనీలో శుక్రవారం ఇంటింటి ప్రచారంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావుతో కలిసి జగదీశ్వర్‌గౌడ్ పాల్గొన్నారు. కాలనీలవాసులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ పదేళ్ల పాలన అంతం చేయాలని, అవినీతి కుటుంబాన్ని తరిమికొట్టాలన్నారు. కులాలకు, మతాలకు అతీతంగా కాంగ్రెస్ సంక్షేమ పథకాలు ఇచ్చిందని, ప్రతి ఇంటికి అందాయన్నారు. పి. జనార్థన్‌రెడ్డి, వైయస్.రాజశేఖర్‌రెడ్డిలు సొంతింటి కల నెరవేర్చారన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, ఇల్లు లేని వారికి సొంత ఇంటి స్థలం, ఇంటి నిర్మాణం కోసం 54 లక్షల రూపాయల సహాయం, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, మహాలక్ష్మీ పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు 2500, గ్యాస్ 500లకు,ఆర్‌టిసి బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, రైతు భరోసా క్రింద ప్రతి ఏటా రైతులకు, కౌలు రైతులకు ఎకరానికి 15 వేల రూపాయలు, వ్యవసాయ కూలీలకు 12 వేల, వరి పంటకు 500 బోనస్, గృహజ్యోతి పథకం ప్రతి కుటుంబానికి ప్రతి నెల 200 యూనిట్ ఉచిత కరెంటు ఇస్తామన్నారు. అందరికీ న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కపిల్ రాజ్, ఏకాంత్ గౌడ్, యాదగిరి, విద్యాకల్పన గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీకి రోజు రోజుకు ఆదరణ పెరుగుతోంది

శేరిలింగంపల్లి పార్టీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నానాటికీ భారతీయ జనతా పార్టీకి మంచి స్పందన లభిస్తోందని ఆ పార్టీ అభ్యర్థి రవికుమార్ యాదవ్ తెలిపారు. వివేకానందనగర్ డివిజన్ కమల ప్రసన్ననగర్, వెంకటేశ్వరనగర్, బాగ్ అమీర్ నుంచి అనేకమంది యువకులు, మహిళలు శుక్రవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి, మరోపక్క దేశం కోసం తీసుకుంటున్న సంచలన నిర్ణయాలకు ఆకర్షితులై అనేక మంది పార్టీలో చేరుతున్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షమానికి ఎప్పుడు కట్టుబడి ఉంటానని మీ ఆశీర్వాదం కావాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

8వ బెటాలియన్‌లో 'మిత్ర షేర్ అండ్ షైన్'

గచ్చిబౌలి: ప్రణాళికతో ముందుకు సాగాలని టీఎస్ఎస్‌పీ 8వ బెటాలియన్ కమాండెంట్ సి.సన్నీ తెలిపారు. శుక్రవారం కొండాపూర్ 8వ బెటాలియన్‌లో మిత్ర షేర్ అండ్ షైన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మాట్లాడుతూ ఆర్థికంగా ఎదగడానికి ఎలాంటి ప్రణాళికలు అవసరం, ఆశావాదం, కృతజ్ఞతా భావం తదితర విషయాలపై అవగాహన కల్పిస్తారని చెప్పారు. శిక్షణను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

హెచ్‌సీయూ-ధర్మవన నేచర్ ఆర్క్ ఫౌండేషన్ మధ్య ఒప్పందం

రాయదుర్గం: ధర్మవన నేచర్ ఆర్క్ ఫౌండేషన్‌తో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ శుక్రవారం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. భారత దేశంలో అరుదైన, అంతరించిపోతున్న మొక్కలు, జంతువుల సంరక్షణకు అంకితం చేయబడిన ఒక ఎన్‌జీఓ ప్రత్యేకించి హైదరాబాద్‌లో భాగమైన తూర్పు కనుమ ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెట్టడానికి ఈ ఒప్పందం కుదుర్చుకున్నారు.

అభివృద్ధి కావాలంటే.. బీఆర్ఎస్‌కు ఓటు వేయాలి

కూకట్‌పల్లి అభ్యర్థి మాధవరం కృష్ణారావు



కేపీహెచ్‌బీ డివిజన్‌లో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడున్న ఎమ్మెల్యే



ఫిరోజ్‌గూడలో ముస్లింల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీ, ఫిరోజ్‌గూడలోని ముస్లిం నాయకులతో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కూకట్‌పల్లిలో తొమ్మిదిన్నర ఏళ్లలో చేసిన అభివృద్ధి పలు సంక్షేమ పథకాల గురించి వివరించారు. అదే విధంగా ముస్లింలకు బీఆర్ఎస్ ప్రభుత్వంలో అందిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. కూకట్‌పల్లి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలంటే రానున్న ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కూకట్‌పల్లి నియోజకవర్గంలో బీజేపీకి షాక్...

తెలంగాణ రాష్ట్ర ఎస్టీ మోర్చ కౌన్సిల్ మెంబర్ పి. గోపాల్ నాయక్ బీజేపీ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బాబూరావు, బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే కృష్ణారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన తూము శ్రీహరి పటేల్

బీఆర్ఎస్‌లో చేరిన శ్రీహరిపటేల్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో పలువురు మంత్రి కేటీఆర్ సమక్షంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మూసాపేట డివిజన్‌కు చెందిన తూము శ్రీహరి పటేల్‌తో పాటు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు తూము కొండల్, సాయి తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వీరికి మంత్రి కేటీఆర్ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఎమ్మెల్యేగా కృష్ణారావును గెలిపించండి

కూకట్‌పల్లి: బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవరం కృష్ణారావు గెలుపుకోసం కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో జోరుగా ప్రచారం జరుగుతోంది. శుక్రవారం మైత్రీనగర్‌లో బీఆర్ఎస్ నాయకులు కూకట్‌పల్లి కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణతో కలసి డా.గొట్టిముక్కల విశ్వ తేజేశ్వరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సందర్భంగా కూకట్‌పల్లి నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇంటింటికి వివరించారు.

ముస్లింల మద్దతు బీఆర్ఎస్‌కే...

ఓల్డ్ బోయిన్‌పల్లి: ముస్లింతో పాటు అన్ని వర్గాల ప్రజల మద్దతు పూర్తిగా బీఆర్ఎస్ పార్టీకేనని కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్ ధీమా వ్యక్తం చేశారు. కూకట్‌పల్లి బీఆర్ఎస్ అభ్యర్థి మాధవరం కృష్ణారావును ప్రజలు భారీ మెజారీతో గెలిపించడం ఖాయమన్నారు. శుక్రవారం మసీద్‌లలో ప్రార్థనలు చేసేందుకు వచ్చిన ముస్లింలను కలసి కరపత్రాలను అందజేశారు. కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. నాయకులు మక్కాల నర్సింగ్‌రావు, సయ్యద్ ఏజాజ్, ఇర్ఫాన్ మేకల హరినాథ్, బుర్రి యాదగిరి, కర్రె జంగయ్య, కర్రె లావణ్య, ఇబ్బు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నేతలు



మైత్రీనగర్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ జూపల్లి





మజీద్ వద్ద కారు గుర్తుకు ఓటు వేసి కృష్ణారావును గెలిపించాలని ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ ముద్దం నర్సింహయాదవ్

ప్రకృతి వినాశనం – మానవ వినాశనమే



వక్తృత్వ పోటీల్లో గెలిచిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ నరేందర్‌రెడ్డి

కూకట్‌పల్లి: ప్రకృతిని కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిదని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు నరేందర్‌రెడ్డి అన్నారు. ప్రకృతిలో జీవించే హక్కు ప్రతి జీవికి ఉందని.. మానవులు ప్రకృతిని నాశనం చేయొద్దని సూచించారు. జాతీయ ప్రకృతి వైద్య దినోత్సవాన్ని పురస్కరించుకొని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీజ్ఞాన్ ప్రతిష్ఠాన్, తెలంగాణ సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు.

ప్రకృతి వైద్యంపై అవగాహన కలిగి ఉండాలి..

◆ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రకృతి వినాశనం – మానవ వినాశనమే అన్నారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం మేడ్చల్ జిల్లా బాధ్యులు మదన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రకృతి ఔషధాల నిలయమన్నారు. ప్రకృతి వైద్యంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రకృతి రక్షణ చేయాలని, కాలుష్య నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఫోరం బాధ్యులు శేఖర్, గాయత్రి, రాణి, శిరీష పాల్గొన్నారు. న్యాయ నిర్ణేతగా ఉపాధ్యాయులు కృష్ణాగౌడ్ వ్యవహరించారు. ఈ సందర్భంగా మానవ జీవన విధానంలో ప్రకృతి పాత్ర అనే అంశంపై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కూకట్‌పల్లి విద్యార్థిని బింధుశ్రీ జిల్లా స్థాయికి ఎంపికయ్యింది.

రూ.10వేల ఆర్థిక సాయం

మూసాపేట: మూసాపేట డివిజన్ జనతానగర్‌లో శ్రీకాకుళం నుంచి బతుకుదెరువు కోసం ఇక్కడికి వలస వచ్చిన ఎం. సీతారామ్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న కూకట్‌పల్లి యూత్ వైస్ ప్రెసిడెంట్ ఎండీ సలీం, మూసాపేట మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. దీంతో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు తూము నిఖిల్‌కుమార్‌ను ఆదేశించటంతో వెంటనే వెళ్లి సీతారామ్ కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. భవిష్యత్తులో ఏ ఆపద వచ్చినా అండగా నిలబడతామని భరోసా ఇచ్చారు.



మృతుడి కుటుంబీకులకు ఆర్థిక సాయం చేస్తున్న తూము నిఖిల్‌కుమార్

19న కార్తీక మాసోత్సవం

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ ఫేజ్–2 చివరి బస్ స్టాప్ వద్ద ఉన్న భ్రమరాంబ మల్లికార్జునస్వామి దేవస్థానంలో కార్తీక మాసోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు ఓ ప్రకటనలో తెలిపారు. 19వ తేదీ ఆదివారం ఉదయం 5గంటల నుంచి ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు. అనంతరం అన్న సంతర్పణ నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు పేర్కొన్నారు.

ఏసీబీ అధికారుల దాడి

కూకట్‌పల్లి: కేపీహెచ్‌బీకాలనీకి చెందిన వినియోగదారుడు ప్రవీణ్ ట్రాన్స్‌ఫార్మర్ అప్‌గ్రేడ్ కోసం కొండాపూర్ డివిజన్ విద్యుత్ కార్యాలయంలో ఏడీఈ ఉదయ్ కుమార్‌ని సంప్రదించారు. అప్‌గ్రేడ్ కోసం రూ.లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో వినియోగదారుడు ఏసీబీ పోలీసులను ఆశ్రయించారు. శుక్రవారం ఉదయం తన ప్రతినిధి కోటిరెడ్డికి డబ్బులు ఇవ్వాలని ఏడీఈ ఉదయ్ సూచించాడు. కేపీహెచ్‌బీ కాలనీలోని ఓ హోటల్‌లో ఆర్టీజియన్ కోటిరెడ్డికి రూ.50వేల నగదు ఇస్తుండగా ఏసీబీ పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వీరిద్దరిని రిమాండ్‌కు తరలించి కోర్టులో హాజరుపరుస్తామని ఏసీబీ అధికారులు తెలిపారు.

ఛట్ పూజకు ఏర్పాట్లు పూర్తి

జగద్గిరిగుట్ట: ఉత్తర భారతీయులు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఛట్‌పూజకు అన్ని ఏర్పాటు పూర్తి చేశామని జగద్గిరిగుట్ట కార్పొరేటర్ జగన్ అన్నారు. శుక్రవారం ఆయన డివిజన్ పరిధిలోని రింగ్ బస్తీ, మగ్దూమ్‌నగర్, సీసాల బస్తీల్లో ఉన్న ఛట్ పూజ కోసం ఏర్పాటు చేసిన కొలనులను సందర్శించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈనెల 19, 20వ తేదీల్లో ఛట్‌పూజ కార్యక్రమాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి



మూసాపేటలో పలు ప్రాంతాల్లో శుక్రవారం నాగుల చవితి పూజలు నిర్వహించారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి పాలు, పూలు, పండ్లు తీసుకెళ్లి పుట్టలో పాలు పోసి పూజలు చేశారు. భరత్‌నగర్ కాలనీలోని హరిహర క్షేత్రం, వి.రామారావునగర్‌లోని నాగదేవత ఆలయ పరిసరాల్లో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. – మూసాపేట/మోతీనగర్







కాంగ్రెస్‌ను గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

కూకట్‌పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్

ఓల్డ్‌బోయిన్‌పల్లి: తెలంగాణలో కేసీఆర్ కుటుంబ పాలనకు స్వస్తి చెప్పే సమయం వచ్చిందని... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు కంకణబద్ధులై ఉన్నారని కూకట్‌పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ అన్నారు. శుక్రవారం ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జునయాదవ్ ఆధ్వర్యంలో డివిజన్‌లోని కాలనీల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బండి రమేష్‌కు మంగళ హారతులు ఇచ్చి పూలు చల్లుతూ స్వాగతం పలికారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ ఆరు గ్యారంటీల కరపత్రాలను అందజేశారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. శుక్రవారం కావడంలో మసీదుల వద్దకు వెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సత్యం శ్రీరంగం, దండుగుల యాదగిరి, గొట్టిముక్కల వేంకటేశ్వర్‌రావు, నల్లోల రాజేందర్

బండి రమేష్ సతీమణి ప్రచారం..

బండి రమేష్ భార్య బండి లకుమాదేవి ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో ప్రచారం చేశారు. ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని మహిళలను కోరారు. రెండు సార్లు బీఆర్ఎస్ పార్టీకి అవకాశం ఇచ్చిరని ఇప్పుడు కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అశోక్, మహేందర్‌యాదవ్, అరుణ్‌రెడ్డి, అస్లం, విజయలక్ష్మి, అరుణరెడ్డి పాల్గొన్నారు.



ఇంటింటికీ వెళ్లి మహిళలకు బొట్టు పెడుతున్న బండి లకుమాదేవి

ధనిక రాష్ట్రాన్ని దివాళా తీయించారు..

కూకట్‌పల్లి: బాలానగర్ డివిజన్ ఫిరోజ్‌గూడలోని అయ్యప్పస్వామి దేవాలయాన్ని శుక్రవారం బండి రమేష్ సందర్శించి పూజలు చేశారు. కేరళ అసోసియేషన్ అయ్యప్ప భక్తి సమితి ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొని అన్నం వడ్డించారు. కేపీహెచ్‌బీ డివిజన్ చకిలం శ్రీనివాసరావు ఆహ్వానం మేరకు మహిళా విభాగం ఆధ్వర్యంలో శ్రీకన్యకా పరమేశ్వరి దేవాలయాన్ని సందర్శించారు. అక్కడే ఉన్న భక్తులను కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బీఆర్ఎస్ పార్టీకి పదేళ్ల అవకాశం ఇస్తే ధనిక రాష్ట్రాన్ని దివాళా తీయించారన్నారు. పదేళ్లలో ఒక అహంకారపూరిత పాలనను తెలంగాణ ప్రజలు చూశారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ రావటం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి పాల్గొన్నారు.



బండి రమేష్‌కు మంగళ హారతులతో స్వాగతం పలుకుతున్న మహిళలు



కేపీ హెచ్‌బీకాలనీలోని శ్రీకన్యకా పరమేశ్వరి దేవాలయంలో మహిళా విభాగం నాయకులతో బండి రమేష్, సత్యం శ్రీరంగం



ప్రచారంలో బండి రమేష్, నల్లోల రాజేందర్,దండుగుల యాదగిరి

గెలిపిస్తే కబ్జాదారులను తరిమి కొడతాం

ముమ్మారెడ్డి ప్రేమకుమార్‌రెడ్డి

కూకట్‌పల్లి: అల్లాపూర్ డివిజన్ పర్వత్‌నగర్‌లో శ్రీసిద్ధి వినాయక, శ్రీదుర్గామల్లేశ్వరి ఆలయంలో శుక్రవారం కూకట్‌పల్లి జనసేన అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్ పూజలు చేశారు. అనంతరం మసీదు వీధి, గవర్నమెంట్ ఆసుపత్రి, గాంధీ విగ్రహం, గాయత్రినగర్, లక్ష్మీనగర్, తులసినగర్, వివేకానందనగర్ వరకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతరం ఆయన మాట్లాడుతూ... అల్లాపూర్ డివిజన్‌లోని చెరువులన్నీ కబ్జాకు గురయ్యాయన్నారు. ఈ కబ్జాదారులను తరిమి కొట్టాలంటే తనను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు పన్నాల హరీష్‌రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు విజయ్, పులిగొళ్ల శ్రీనివాస్, శ్రీలక్ష్మి, రాజేష్, కొల్లా శంకర్ జనసేన నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీకే గ్యారంటీ లేదు.. ప్రజలకేమి గ్యారంటీ ఇస్తారు...

కూకట్‌పల్లి: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకే గ్యారంటీ లేదని.. ప్రజలకు ఇంకేమి గ్యారంటీ ఇస్తుందని కూకట్‌పల్లి అసెంబ్లీ బీజేపీ ఇన్‌చార్జ్ మాధవరం కాంతారావు విమర్శించారు. శుక్రవారం ఆయన ప్రశాంత్‌నగర్, శక్తిపురం, ఏవీబీపురం, దయార్‌గూడ ప్రాంతాల్లో బీజేపీ–జనసేన పార్టీ ఉమ్మడి అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమకుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో గాజు గ్లాసు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. అనంతరం కాంతారావు మాట్లాడుతూ... రాష్ట్రాన్ని దోచుకుంటున్న బీఆర్ఎస్, దేశాన్ని దోచేసిన కాంగ్రెస్ పార్టీల పాలనను ప్రజలు చీదరించుకుంటున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన నాయకులు సూర్యరావు, నాయకులు పద్మయ్య, నాగరాజు, వినయ్ పాల్గొన్నారు.



అల్లాపూర్ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న ముమ్మారెడ్డి ప్రేమకుమార్, నాయకులు